క్లుప్తంగా

ఉద్యోగావకాశాలను సద్వినియోగం చేసుకోండి

గూడూరు: మల్టీ నేషనల్ కంపెనీల్లో ఉద్యోగావకాశాలను అర్హత కలిగిన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి శ్యాంమోహన్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. అందులో శ్రీసిటీలోని స్కిల్ కళాశాలలో ఉచిత వసతితోపాటు, అత్యున్నత స్థాయి ఉచిత శిక్షణ, ఉద్యోగావకాశాల నిమిత్తం ఇంజినీరింగ్‌లో ఉత్తీర్ణులైన యువతీ యువకులకు నేడు బుధవారం గూడూరులోని ఐటీఐ కళాశాలలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. వివరాలకు 9505023016 నంబర్‌ను సంప్రదించాలని ఆయన ప్రకటనలో కోరారు.

పౌష్టికాహారంతోనే తల్లీబిడ్డ క్షేమం



అవగాహన కల్పిస్తున్న సీడీపీఓ అరుణ

సైదాపురం: పౌష్టికాహారంతోనే తల్లీబిడ్డ క్షేమంగా ఉంటారని రాపూరు సీడీపీఓ అరుణ పేర్కొన్నారు. గిద్దలూరు అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం సెక్టార్ సమావేశాన్ని నిర్వహించారు. రక్తహీనత నివారణ, కిశోర్ బాలికలు, గర్భిణులు పాటించాల్సిన జాగ్రత్తలపై సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. సూపర్వైజర్ ఫాతిమా పాల్గొన్నారు.

ఇబ్బందులు లేకుండా చర్యలు

సైదాపురం: ప్రత్యేక కూడల్లో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని రాపూరు సీఐ కోటేశ్వరరావు తెలిపారు. సైదాపురం పోలీస్‌స్టేషన్‌ను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. అనంతరం బస్టాండ్ ప్రాంతంలో పలు వాహనాలను తనిఖీ చేశారు. ఎస్‌ఐ నాగబాబు పాల్గొన్నారు.

అభినందనలు



అనుశ్రీ

వెంకటగిరిరూరల్(బాలాయపలి): ఏపీ గ్రామ, వార్డు సెక్రటరీ మహిళా పోలీస్ వెల్ఫేర్ అసోసియేషన్ తిరుపతి జిల్లా జాయింట్ సెక్రటరీగా బాలాయపల్లి మండలం గొట్టికాడు సచివాలయం మహిళా సంరక్షణ కార్యదర్శి అనుశ్రీ ఎంపికైంది. ఫిబ్రవరి నెలలో తిరుపతిలో నిర్వహించిన మహిళా పోలీస్ వెల్ఫేర్ అసోసియేషన్‌లో అనుశ్రీకి అవకాశం దక్కింది. మంగళవారం మండలంలోని పలు సచివాలయాల మహిళా పోలీసులు, సిబ్బంది అనుశ్రీకి అభినందనలు తెలిపారు.

నేడు ఎమ్మెల్సీ ఎన్నికలపై శిక్షణ తరగతులు

సూళ్లూరుపేట: మార్చి.13న నిర్వహించనున్న పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి సూళ్లూరుపేట, గూడూరు రెవెన్యూ డివిజన్ల పరిధిలోని పోలింగ్ ఆఫీసర్స్, అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్స్‌కు నేడు బుధవారం ఉదయం 10.30 గంటలకు నాయుడుపేట పట్టణంలోని కేకే కల్యాణసదన్‌లో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని ఆర్డీఓ చంద్రముని తెలిపారు. ఈ కార్యక్రమానికి పీఓలు, ఏపీఓలు అందరూ తప్పక హాజరుకావాలని కోరారు.

సత్కారం



మేరిగను కలిసిన నేతలు

గూడూరు: ఉమ్మడి నెల్లూరు జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్‌ను, వైఎస్సార్ సీపీ విభాగం రాష్ట్ర కార్యదర్శి మగ్దూం మోహిద్దీన్ మంగళవారం కలిశారు. నెల్లూరులోని ఆయన నివాసంలో మేరిగను కలిసి, అజ్మీర్ దర్గా పవిత్ర వస్త్రంతో ఆయన్ను సత్కరించారు. బాబు, హర్షద్, కరీముల్లా పాల్గొన్నారు.

ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా భారత్

గూడూరు: అవినీతి రహిత పాలన అందిస్తూ, ప్రపంచంలోనే భారత దేశాన్ని అగ్రగామి దేశంగా ప్రధాని మోదీ చేస్తున్నారని, అది ఆయనకే సాధ్యమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఆయన గూడూరు పట్టణంలో నియోజకవర్గస్థాయి బీజేపీ నాయకులు, కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. నేతలు పాపారెడ్డి పురుషోత్తమరెడ్డి, కోటేశ్వరరావు, బాలకృష్ణంనాయుడు పాల్గొన్నారు.

చెంగాళమ్మ సేవలో మెజీషియన్ రమేష్

సూళ్లూరుపేట: తెలంగాణా రాష్ట్రంలో ప్రముఖ మెజీషియన్, తెలంగాణా టూరిజం శాఖ ఇంజినీర్‌గా పనిచేస్తున్న మర్రి రమేష్ దంపతులు కుటుంబసమేతంగా సూళ్లూరుపేట చెంగాళమ్మ పరమేశ్వరిని మంగళవారం దర్శించుకున్నారు. ఆయన వెంట మెజీషియన్ ఎంఎస్ రెడ్డి ఉన్నారు.

వృద్ధులకు కంటి పరీక్షలు

రాపూరు: రాపూరు ప్రభుత్వ వైద్యశాలలో వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా వృద్ధులు 35 మందికి మంగళవారం కంటి పరీక్షలు నిర్వహించినట్లు కంటి వైద్యులు గురవయ్య తెలిపారు. త్వరలో అవసరమైన వారికి కంటి అద్దాలు అందిస్తామని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

సాంకేతిక విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి



దీవీ సత్రం గురుకులంలో..



గూడూరులో..



సైదాపురం: మర్లపూడి ఉన్నత పాఠశాలలో..



నాయుడుపేటలో..



పెళ్లకూరు: తాళ్వాయిపాడులో ..



వాకాడులో..



చిల్లకూరులో..



కోటలో..

పెళ్లకూరు: విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఎంఈఓ సుబ్రమణ్యం అన్నారు. మంగళవారం తాళ్వాయిపాడు జెడ్పీ హైస్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులు వివిధ రకాల వైజ్ఞానిక ప్రదర్శనలు చేశారు. విజ్ఞాన ప్రదర్శనలను పరిశీలించి ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు పర్యావరణ సమతుల్యంపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు క్విజ్, వక్తృత్వం, చిత్రలేఖన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. హెచ్‌ఎం చలంబాబు పాల్గొన్నారు.

పరిజ్ఞాన అభివృద్ధి అవసరం..

దొరవారిసత్రం: ప్రతి విద్యార్థి ప్రాథమిక దశ నుంచే విజ్ఞానంతో పాటు పరిజ్ఞానపరంగా అభివృద్ధి చెందాలని షార్ రిటైర్డ్ శాస్త్రవేత్త బాలషణ్ముగం తెలిపారు. దొరవారిసత్రంలోని బీసీ గురుకుల పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రిన్సిపల్ తిరుపతయ్య, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు చెంగయ్య, సభ్యులు రామూర్తి, మస్తాన్, మున్నెయ్య, వెంకటరమణయ్య పాల్గొన్నారు.

సైన్స్ ఫలాలు అందినప్పుడే అభివృద్ధి..

సైదాపురం: మర్లపూడి ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తయారు చేసిన పలు పరికరాలను హెచ్‌ఎం చలపతి పరిశీలించారు. విద్యా కమిటీ చైర్మన్ చీర్ల వెంకురెడ్డి, ఉపాధ్యాయులు లక్ష్మీదేవి, శివకృష్ణ పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం...

గూడూరురూరల్: గూడూరు మండలం విందూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులచే నిర్వహించిన సైన్స్ ప్రదర్శనను పాఠశాల హెచ్‌ఎం డి.జయరామనాయుడు ప్రారంభించారు. అనంతరం సైన్స్ ఉపాధ్యాయులు జోసెఫ్, పుల్లంరాజు, బాలమురళి, మురళీకృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. ఉపాధ్యాయులు సురేష్, రఘురామ్, చంద్రశేఖర్, దయాకర్, కృష్ణారావు, భవాని, కామాక్షి, రవీంద్ర, సీఆర్‌పీ శ్రీనివాసులు, పీడీ కరిముల్లాఖాన్ పాల్గొన్నారు.

సైన్స్ పట్ల మక్కువ పెంచుకోవాలి..

గూడూరు: స్థానిక పూలతోట ప్రాంతంలోని సరస్వతీ శిశు మందిరంలో మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. హెచ్‌ఎం శోభ పాల్గొన్నారు.

నాయుడుపేటలో..

నాయుడుపేటటౌన్: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులకు క్విజ్, డ్రాయింగ్ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ప్రిన్సిపల్ ఎం మధుసూదన శర్మ, భౌతిక శాస్త్ర ప్రధానాచార్యులు జి.వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఘనంగా జరుపుకున్నారు. హెచ్‌ఎం దొరస్వామి పాల్గొన్నారు.

అలరించిన సైన్స్ ఎగ్జిబిషన్..

వాకాడు: వాకాడులోని సెయింట్ పాల్స్ పాఠశాలలో మంగళవారం సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. విద్యార్థులు అత్యుత్తమ రూపకల్పనలు ప్రదర్శించారు. ఉప సర్పంచ్ రాజశేఖర్‌రెడ్డి, సైన్స్ పాఠశాల కరస్పాండెంట్ సుమంత్ పాల్గొన్నారు.

రామాపురం పాఠశాలలో..

తడ: మండలంలోని రామాపురం ఉన్నత పాఠశాలలో మంగళవారం జాతీయ సైన్స్‌డే వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు తమతమ ఆలోచనలతో తయారు చేసిన ప్రాజెక్టులను ప్రదర్శించారు. ప్రదర్శనలను హెచ్‌ఎం కామేశ్వరరావు, సైన్స్ ఉపాధ్యాయులు జయరాములు, సీఆర్‌పీ గోపి పరిశీలించి అభినందించారు.

భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదగాలి..

చిల్లకూరు: వరగలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు పలు ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. అదాని ఫౌండేషన్ కృష్ణపట్నం ప్రతినిధులు, రాజేశ్వరంజన్, రమేష్‌బాబు, హెచ్‌ఎం శివసుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. చింతవరం జెడ్పీ పాఠశాలలో ఎంపీటీసీ పాలూరు మాధవి, హెచ్‌ఎం సుబ్బారావు, పారిచెర్లవారిపాళెం జెడ్పీ పాఠశాలలో హెచ్‌ఎం సుధాకర్, శివరామిరెడ్డి పాల్గొన్నారు. చింతవరం రేస్ స్కూల్‌లో జిందాల్ సింహపురి పవర్ ప్రాజెక్టు ప్రతినిధులు పాఠశాలలో విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలను తిలకించి మొదటి ముగ్గురు విజేతలకు ప్రాజెక్టు ద్వారా నగదు బహుమతులు అందించారు.

ఓజిలిలో..

ఓజిలి: చిలమానుచేను, ఆర్మేనిపాడు ఉన్నత పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. డాక్టర్ సీవీ రామన్ చిత్రపటానికి ఎంఈఓ శైలజ, ఉపాధ్యాయులు నివాళులర్పించారు. విద్యార్థులు చేసిన సైన్స్ ప్రదర్శనలను ఎంఈఓ పరిశీలించారు. ఈ సైన్స్‌ఫేర్‌లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. హెచ్‌ఎం అనుసూయమ్మ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కోటలో..

కోట: కోట బాలికల ఉన్నత పాఠశాలలో ఎంఈఓ వెంకటసునీల్ సైన్స్‌ఫేర్‌ను ప్రారంభించారు. విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలు ఆకట్టుకున్నాయి.ఉత్తమ ప్రదర్శనలకు బహుమతి ప్రదానం చేశారు.

సూళ్లూరుపేటలో..

సూళ్లూరుపేట: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సీవీ రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. క్విజ్ పోటీ విజేత విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ఎల్‌బీ శంకరశర్మ పాల్గొన్నారు.



విందూరులో..



తడ: రామాపురంలో..



సైన్స్ ప్రదర్శనను పరిశీలిస్తున్న ఎంఈఓ శైలజ

విద్యుత్ వేళలు మార్చేలా చర్యలు



ఎమ్మెల్యే వరప్రసాద్‌రావుకు వినతి పత్రం అందజేస్తున్న నిమ్మ రైతులు

- ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసిన నిమ్మ రైతులు

గూడూరు: విద్యుత్ సరఫరా వేళలు మార్చాలని, ఎమ్మెల్యే వరప్రసాద్‌రావుకు నిమ్మ రైతులు మంగళవారం సాయంత్రం వినతి పత్రం అందజేశారు. గూడూరు రూరల్ పరిధిలోని మేగనూరు, అయ్యవారిపాళెం గ్రామాలకు చెందిన రైతులు ఎమ్మెల్యేని కలిశారు. సాధారణంగా ఉదయం 9 గంటలకు విద్యుత్ సరఫరా చేస్తున్నారని, అలాకాకుండా ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ విద్యుత్ సరఫరా ఇస్తే, తమకు అనుకూలంగా ఉంటుందని వారు ఎమ్మెల్యేని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే ఎలక్ట్రికల్ ఈఈకి రైతుల విన్నపం మేరకు సరఫరా ఇచ్చేలా చూడాలని లేఖ ద్వారా తెలియజేశారు.

దాడి కేసులో తొమ్మిది మందిపై కేసు నమోదు



ముమ్మడి సుబ్బారావు వద్ద దాడి వివరాలు తెలుసుకుంటున్న డీఎస్పీ రాజగోపాల్‌రెడ్డి

ఓజిలి: ఓజిలి గ్రామంలోని ఆర్‌ఆర్‌హెచ్‌పీ గ్యాస్ గోదాములో సోమవారం రాత్రి దాడికి పాల్పడిన ఘటనలో తొమ్మిది మందిపై కేసు నమోదు చేసినట్లు నాయుడుపేట డీఎస్పీ రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. ఈ సంఘటనపై డీఎస్పీ మంగళవారం విచారణ చేపట్టారు. గోదాముపై జరిగిన దాడికి గల కారణాలను గ్యాస్ నిర్వాహకుడు ముమ్మడి సుబ్బారావును అడిగి వివరాలు తెలుసుకున్నారు. అయన మాట్లాడుతూ గ్యాస్ గోదాముపై దాడి చేసిన ఫ్రాంక్లిన్, బన్నీ, అజయ్, వంశీ, క్రాంతికుమార్, శాంతకుమార్, రాంకీ, కోటేశ్వరరావు, కస్తూరయ్యలపై కేసు నమోదు చేసినట్లు వీరిని అదుపులోకి తీసుకుంటామని తెలిపారు. వ్యక్తిగత, రాజకీయకక్షలతో ఓజిలి గ్రామపంచాయతీలో విద్వేష పూరితంగా ఘర్షణలు జరుగుతున్నాయని, ఈ ఘర్షణలకు పాల్పడిన వారిపై చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఓజిలి గ్రామంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ పికెట్ ఏర్పాటు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. డీఎస్పీ వెంట నాయుడుపేటరూరల్ సీఐ సోమయ్య, ఓజిలి, పెళ్లకూరు ఎస్‌ఐలు దారం ఆదిలక్ష్మి, కృష్ణారెడ్డి ఉన్నారు.

నిమ్మ రైతులకు కంటి అద్దాలు

గూడూరురూరల్: కొండాగుంట గ్రామంలోని సచివాలయంలో ఐసీఐసీఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇండియా విజన్ ఇన్‌స్టిట్యూట్ సహకారంతో నిమ్మ, పాడి రైతులకు ఇటీవల ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసి కంటి పరీక్షలు నిర్వహించారు. ఈమేరకు మంగళవారం నిమ్మ, పాడి రైతులకు అవసరమైన కంటి అద్దాలను గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు వాకాటి మస్తాన్‌రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ జిల్లా అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, కమ్యూనిటీ ఫెసిలిటేటర్లు మస్తానమ్మ, మస్తానయ్య, గోపాల్ పాల్గొన్నారు.

దర్జీలకు గుర్తింపు ఇచ్చింది జగనన్నే!



డక్కిలిలో మొక్కలు నాటుతున్న టైలర్లు

డక్కిలి: రాష్ట్రంలోని లక్షలాది మంది దర్జీలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గుర్తింపు ఇచ్చారని డక్కిలి టైలర్స్ యూనియన్ అధ్యక్షుడు కుమార్ తెలిపారు. డక్కిలి సచివాలయంలో మంగళవారం టైలర్స్‌డే సందర్భంగా సీనియర్ దర్జీలను ఘనంగా సన్మానించారు. అనంతరం డక్కిలి సచివాలయం ఆవరణలో మొక్కలు నాటి అన్నదానం చేశారు. పంచాయతీ కార్యదర్శులు ప్రభాకర్, రాజా, టైలర్లు బండారు, ఎంఎస్ టైలర్ పాల్గొన్నారు.

ఘనంగా టైలర్స్ డే

సైదాపురం: స్థానిక బస్టాండ్‌లో మంగళవారం ఘనంగా టైలర్స్‌డేను మండల టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జెండాను ఆవిష్కరించారు. అధ్యక్షుడు చిలకల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దర్జీల సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. అలాగే దర్జీల అభ్యున్నతికి మరింత సంక్షేమ ఫలాలను అందించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో రహంతుల్లా, ఆవుల పెంచలయ్య, రఫీ, జిలాని, దామోదర్, జక్కల శ్రీనివాసులు, నవనాథులు, సిద్ధలయ్య, దశయ్య, వెంకటయ్య, బాషా, వెంకటరత్నం పాల్గొన్నారు.

చిన్నారికి నగదు సాయం

సూళ్లూరుపేట: పట్టణంలోని సాయినగర్‌కు చెందిన వెన్నెల అనే చిన్నారికి చాంపియన్ స్కూల్ అధినేత చంద్రారెడ్డి నిర్వహిస్తున్న హెల్పింగ్ హ్యాండ్స్ అనే సంస్థ ద్వారా రూ.20 వేల నగదు సాయాన్ని ఎమ్మెల్యే చేతులమీదుగా అందజేశారు. అగ్నిప్రమాదంలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారి వైద్యం ఖర్చుల నిమిత్తం నగదు సాయాన్ని అందజేశారు.

ఆర్డీఓలకు ఎన్నికల సూచనలు



వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీఓలు

నాయుడుపేట టౌన్: చిత్తూరు జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి జరిపిన వీడియో కాన్ఫరెన్స్‌లో నాయుడుపేట రెవెన్యూ కార్యాలయంలో మంగళవారం సూళ్లూరుపేట, గూడూరు ఆర్డీఓలు చంద్రముని, కిరణ్‌కుమార్‌లకు పాల్గొన్నారు. మార్చి 13 జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి జరిపిన సమావేశంలో జిల్లా రిటర్నింగ్ అధికారి పలు సూచనలు చేశారు.

ఎన్‌బీకేఆర్ ఐఎస్టీపై ఆరోపణలు తగవు

కోట: ఎన్‌బీకేఆర్ ఐఎస్టీలో విద్యార్థులపై ఫీజుల కోసం ఎలాంటి ఒత్తిడి చేయడం లేదని కళాశాల డైరెక్టర్ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. ఫీజుల కోసం విద్యార్థులను తరగతుల నుంచి గెంటివేస్తున్నారంటూ ఓ పత్రికలో వచ్చిన వార్తలు అవాస్తమని ఆయన తెలిపారు. మంగళవారం కళాశాలలో డైరెక్టర్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్‌బీకేఆర్ విద్యాసంస్థల కరస్పాండెంట్, వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి ప్రతిష్ఠను దిగజార్చేందుకు కొందరు ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం కొందరు కళాశాల విషయంలో తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

గూడూరు: చిన్న వయస్సు నుంచే చట్టాలపై అవగాహన కల్గి ఉండాలని 7వ అదనపు జిల్లా జడ్జి షమ్మీ పర్వీన్ సుల్తానా బేగం పేర్కొన్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు రెండవ పట్టణంలోని నరశింగరావుపేట ప్రాంతంలోని బాలసదన్‌ను మంగళవారం సాయంత్రం ఆమె పరిశీలించారు. ఆమె వారితో వసతులపై మాట్లాడారు. అనంతరం సైన్స్ దినోత్సవం గురించి వివరించి, బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. అనంతరం కేక్ కట్ చేసి వారికి తినిపించారు.

వెంకటగిరి సంస్థానం అమ్మవారు రత్నకుమారి కన్నుమూత

వెంకటగిరి: వెంకటగిరి సంస్థానం పెద్దరాజా వీవీవీఆర్‌కే యాచేంద్ర పెద్ద కుమార్తె శ్రీమతి రత్నకుమారి మంగళవారం హైదరాబాద్‌లో మృతిచెందినట్లు సంస్థానం రాజా సేవా సమతి నిర్వాహకులు మంగళవారం సాయంత్రం ఓ ప్రకటనలో తెలిపారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించండి



హోలీక్రాస్ ఇంగ్లిష్ మీడియం స్కూల్ ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిలివేటి

- ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

సూళ్లూరుపేట: మార్చి 13న జరగనున్న పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య కోరారు. పట్టణంలోని వీఎస్ఎస్‌సీ హోలీ క్రాస్ ఇంగ్లిష్ మీడియం స్కూల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులతో మంగళవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటును వైఎస్సార్ సీపీ బలపరుస్తున్న అభ్యర్థి పేర్నాటి శ్యామ్‌ప్రసాద్ రెడ్డికి వేసి ఆశీర్వదించాలని కోరారు. ముఖ్యమంత్రి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వల్ల విద్యార్థులకు, నిరుద్యోగులకు, నిరుపేదలకు మంచి జరుగుతోందని అన్నారు. అందుకే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపిస్తే ఏపీ అన్ని రంగాల్లో ముందువరుసలో ఉంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఏపీ నాటక అకాడమీ పరిషత్ డైరెక్టర్ కళత్తూరు శేఖర్ రెడ్డి, పూసల బలిజ కార్పొరేషన్ డైరెక్టర్ తుపాకుల ప్రసాద్, పార్టీ నేతలు గోగుల తిరుపాల్‌యాదవ్ పాల్గొన్నారు.



ప్రచారంలో వైఎస్సార్‌సీపీ నేతలు

ఎమ్మెల్సీగా గెలిపించండి.

చిల్లకూరు: తూర్పు రాయలసీమ వైఎస్సార్‌సీపీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వైఎస్సార్‌సీపీ నేతలు మంగళవారం మండలంలోని పలు గ్రామాలలో పట్టభద్రులను కలుసుకుని కరపత్రాలను అందించి ఓట్లు అభ్యర్థించారు. నేతలు దువ్వూరు చంద్రారెడ్డి, వెదనపర్తి మనోజ్‌రెడ్డి, జక్కంరెడ్డి మదురెడ్డి, ఎంపీటీసీ దర్శిగుంట శైలజ పాల్గొన్నారు.

మర్యాదపూర్వక కలయిక

గూడూరు: వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డిని, పార్టీ సీఈసీ సభ్యుడు, ఉదయగిరి నియోజకవర్గ పరిశీలకులు కొడవలూరు ధనుంజయరెడ్డిని, ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ మంగళవారం కలిశారు. నెల్లూరులోని రాంకుమార్ రెడ్డి నివాసంలో ఆయన్ను కలిసి, శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. డీఆర్ ఉత్తమ్‌లో ధనుంజయరెడ్డిని కలిసి, శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛాన్ని అందజేశారు.



నేదురుమల్లికి పుష్పగుచ్ఛం ఇస్తున్న ఎమ్మెల్సీ మేరిగ



ధనుంజయరెడ్డికి పుష్పగుచ్ఛం ఇస్తున్న మేరిగ

డ్రగ్స్ రహిత రాష్ట్రంగా చేసేందుకు కృషి



సావినీర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్ఈబీ సీఐ, అధ్యాపకులు

గూడూరు: డ్రగ్స్ రహిత రాష్టంగా చేసేందుకు ప్రభుత్వం ఎంతో కృషిచేస్తోందని ఎస్ఈబీ ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్ పేర్కొన్నారు. స్థానిక ఎస్‌కేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఐక్యూఏసీ కన్వీనర్ డాక్టర్ కె. శివప్రసాద్ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల వినియోగం– యువతపై వాటి దుష్పరిణామాలు అనే అంశంపై జాతీయ సెమినార్ నిర్వహించారు. సీఐ విజయ్‌కుమార్ మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాల బారినపడి ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. యువతకు మత్తు పదార్థాల వినియోగం ద్వారా కలిగే దుష్పరిణామాలను వివరించే క్రమంలోనే అవగాహన సదస్సులు ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని ఆయన తెలిపారు. ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దేశ అభివృద్ధి యువత చేతుల్లోనే ఉందన్నారు. యువత మత్తు పదార్థాల జోలికెళ్లకుండా, బాగా చదివి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వై శ్రీనివాసులు, వ్యాయామ అధ్యాపకులు పి.నారాయణరాజు, ఎస్‌వీ. నాగేంద్రప్రసాద్ పాల్గొన్నారు.